# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 416 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,శనివారం.19.07.2025 పేజీలు :6 వెల : రూ.4




## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## నెల్సన్ మండేలా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 18

స్వేచ్ఛ అనేది జీవుల జన్మ హక్కు నా స్వేచ్ఛ కోసం నా ప్రజల జన్మ హక్కును అమ్ముకోలేను కావాలంటే జైల్లోనే మరణిస్తాను. ఆయన గౌరవార్థం అంతర్జాతీయ నెల్సన్ మండేలా కి జన్మదిన శుభాకాంక్షలు డాక్టర్ ధనసరి సీతక్ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

## మావోయిస్టు దంపతుల లొంగుబాటు

### 45 ఏళ్ల పోరాటం తర్వాత జనజీవన స్రవంతిలోకి

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 18

నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన సీనియర్ నాయకులు మాల సంజీవ్ (62) అతని భార్య పార్వతి అలియాస్ దీనా (50) రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ముందు లొంగిపోయారు. 45 ఏళ్లుగా అండర్ గ్రౌండ్‌లో ఉండి విప్లవ పోరాటాలు చేసిన ఈ దంపతులు వృద్ధాప్యంలో పోలీసుల ఎదుట ఆయుధాలు దించారు. జన నాట్య మండలి (జేఎన్‌ఎం)లో గద్దర్ తర్వాత కీలక పాత్ర పోషించిన సంజీవ్ దంపతుల లొంగుబాటు మావోయిస్టు ఉ ద్యమంలో పెద్ద మలుపుగా చూస్తున్నారు.

గద్దర్ అనుచరుడి నుంచి మావోయిస్టు నాయకుడి వరకు

మాల సంజీవ్ అలియాస్ లెంగు దాదా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యాప్రాల్ నివాసి. 1980లో సీపీఐ (ఎమ్‌ఎల్) పీపుల్స్ వార్‌లో గద్దర్ నాయకత్వంలో జన నాట్య మండలి (జేఎన్‌ఎం)లో చేరాడు. గద్దర్ ముఖ్య అనుచరుడిగా పనిచేసి, జేఎన్‌ఎం బృందంతో కలిసి భారతదేశంలోని 16 రాష్ట్రాల్లో పర్యటించాడు. పీపుల్స్ వార్ గురించి ప్రచారం చేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాడు.

1982లో కరీంనగర్ హుజూరాబాద్‌కు చెందిన పంజాల సరోజ అలియాస్ విద్యను వివాహం చేసుకున్నాడు. 2002లో ములుగు జిల్లా అయిలాపూర్ అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్‌లో విద్య మరణించింది. 1996లో మనుగూరు దళంలో చేరి డివిజన్ కమిటీ సభ్యుడిగా (డీవీసీఎం) పనిచేశాడు. 2001లో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా (ఎస్‌సీఎం) పదోన్నతి పొంది ఉత్తర తెలంగాణ ప్రత్యేక జోనల్ కమిటీ (ఎన్‌టీఎస్‌జెడ్‌సీ)లో పనిచేశాడు. 2003లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (డీకేఎస్‌జెడ్‌సీ)కి బదిలీ అయి, చైతన్య నాట్య మంచ్ (సీఎన్‌ఎం) ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహించాడు. సంజీవ్, దీనా హిందీ, తెలుగు, స్థానిక కోయ భాషలు నేర్చుకుని గిరిజనులను మావోయిస్టు పార్టీ వైపు ఆకర్షించేవారు. సంజీవ్ పై రూ. 20 లక్షల రివార్డ్ ఉంది.



పార్వతి (దీనా) ప్రస్థానం

పెరుగుల పార్వతి అలియాస్ దీనా నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలం వంకేశ్వరం గ్రామ నివాసి. 1992లో నల్లమల ప్రాంతంలో సీపీఐ (ఎమ్‌ఎల్) పీపుల్స్ వార్ గ్రూపు అప్పర్ ప్లాట్యూ దళంలో చేరింది. 1998లో ఏరియా కమిటీ సభ్యురాలిగా (ఏసీఎం) పదోన్నతి పొంది జేఎన్‌ఎంలో పనిచేసింది. 2007లో డీకేఎస్‌జెడ్‌సీకి బదిలీ అయి సీఎన్‌ఎంలో చేరింది. 2016లో డివిజన్ కమిటీ సభ్యురాలిగా (డీవీసీఎం) పదోన్నతి పొంది, డీకేఎస్‌జెడ్‌సీ సాంస్కృతిక ఉప-సమితి సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టింది. 2018లో రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా (ఎస్‌సీఎం) పదోన్నతి పొందింది. దీనా పై కూడా రూ. 20 లక్షల రివార్డ్ ఉంది. ఇద్దరూ గతంలో ఎన్నో ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించుకున్నారు.

లొంగుబాటు కారణాలు.

తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న వెల్ఫేర్ స్కీమ్స్, పోలీసు రిఫార్మ్స్ వల్ల మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని సీపీ సుదీర్ బాబు తెలిపారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని, వారి పేరుపై ఉన్న రివార్డ్‌లను వారికే ఇస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోయి సమాజంలో కలిసిపోవాలని సుదీర్ బాబు కోరారు. ఈ లొంగుబాటు మావోయిస్టు ఉద్యమానికి పెద్ద దెబ్బగా చూస్తున్నారు.

## పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుందిరంగనాథ్




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 18

హైడ్రా నిర్వహణపై కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయని చెప్పారు. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించామని, వాటి విలువు దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుందని తెలిపారు. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నామని, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగిందని పేర్కొన్నారు. పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుందని రంగనాథ్ వివరించారు.

## యోగి ఆదిత్యనాథ్ హయాంలో 15 వేల ఎన్‌కౌంటర్లు, 238 మంది నేరస్థుల హతం

యుపి/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 18


సుమారు 30 వేల మందికి పైగా నిందితులను అరెస్టు చేసినట్లు వెల్లడి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేరస్థులపై ఉక్కుపాదం మోపుతున్నామని వెల్లడి మీరట్ జోన్‌లో అత్యధిక ఎన్‌కౌంటర్లు జరిగినట్లు వెల్లడి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాలనలో రాష్ట్రంలో 15 వేల ఎన్‌కౌంటర్ కేసులు నమోదయ్యాయని ఉత్తరప్రదేశ్ పోలీసు అధికారులు తెలిపారు. యోగి ఆదిత్యనాథ్ 2017లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఇప్పటి వరకు ఈ ఎన్‌కౌంటర్లు జరిగాయని, కీలక ఆపరేషన్‌లలో 238 మంది మరణించారని డీజీపీ రాజీవ్ కృష్ణ వెల్లడించారు. దాదాపు 30 వేల మందికి పైగా నిందితులను అరెస్టు చేశామని, పోలీసులపై దాడికి ప్రయత్నించిన ఘటనల్లో 9 వేల మందికి కాలికి గాయాలయ్యాయని ఆయన పేర్కొన్నారు. పరారీలో ఉన్నవారు, తరుచూ నేరాలకు పాల్పడే వారి కోసం చేపట్టిన ఆపరేషన్‌లలో 238 మంది మరణించారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేరస్థులపై ఉక్కుపాదం మోపుతున్నామని ఆయన స్పష్టం చేశారు. గడిచిన ఎనిమిదేళ్లలో 14,973 ఆపరేషన్లు చేపట్టి




30,694 మంది నేరస్థులను అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో పోలీసులపై దాడులకు పాల్పడిన 9,467 మందికి కాలికి గాయాలయ్యాయని తెలిపారు. మీరట్ జోన్‌లో అత్యధిక ఎన్‌కౌంటర్లు జరిగాయని డీజీపీ తెలిపారు. ఆ తర్వాత ఆగ్రా, బరేలీ, వారణాసిలలో నేరస్థులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. నేర నిర్మూలనే లక్ష్యంగా పని చేస్తున్నామని ఆయన అన్నారు.




## శనివారం రోజుతిరుపతిలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం.



తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ జూలై 18

రేణిగుంటలో ఘనవ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించనున్న సీఎం తిరుపతి, కపిలతీర్థంలో కపిలేశ్వరస్వామిని దర్శిం చుకోమన్న చంద్రబాబు కపిలతీర్థంలో స్వచ్ఛాంధ్ర ప్రతినిధులతో భేటి కానున్న సీఎం చంద్రబాబు పోలీస్ పరేడ్ మైదానంలో ప్రజావేదిక నిర్వహించనున్న సీఎం చంద్రబాబు పోలీస్ పరేడ్ మైదానంలో ప్రజావేదిక నిర్వహించనున్న సీఎం చంద్రబాబు. అలిపిరిలో కంచికామకోటి మహామండపాన్ని సందర్శిం చుకోనున్న సీఎం. సాయంత్రం తిరిగి అమరావతి రానున్న సీఎం చంద్రబాబు.

## నేడు నాగర్‌కర్నూల్ జిల్లాలో సీఎం రేవంత్ పర్యటన



నాగర్ కర్నూల్ జిల్లానివాస్ న్యూస్ జూలై 18

కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన అనంతరం బహిరంగ సభలో పాల్గొననున్న రేవంత్ మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ

## నిమిషా ప్రియ కేసు క్షమాభిక్ష కోరేందుకు కమిటీ ఏర్పాటును పరిశీలించనున్న సుప్రీం కోర్టు!

హైదరాబాద్ నివాస్ న్యూస్

జూలై 18 యెమెన్‌లో మరణశిక్ష విధించబడిన మలయాళీ నర్సు నిమిషా ప్రియకు క్షమాభిక్ష ప్రసాదించడానికి బాధితురాలి కుటుంబంతో చర్చలు జరపడానికి దౌత్య-మధ్యవర్తిత్వ బృందాన్ని నియమించాలని సేవ్ నిమిషా ప్రియ ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్ దాఖలు చేసిన కేసును సుప్రీం కోర్టు ఈ రోజు (జూలై 18) పరిశీలిస్తుంది సేవ్ నిమిషా ప్రియ ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్ కోర్ కమిటీ సభ్యుడు దినేష్ నాయర్ మాట్లాడుతూ.. "కేరళలో ఉన్న ఆమె చిన్న కుమార్తె, ఆమె వృద్ధ తల్లి పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, ఆమె ప్రాణాలను కాపాడటానికి ప్రతి ఒక్కరూ మానవతా ప్రయత్నంలో చేరాలని మేం కోరుతున్నాం" అని అన్నారు కేరళకు




చెందిన నిమిషా ప్రియ అనే నర్సు 2017లో తన యెమెన్ వ్యాపార భాగస్వామి తలాల్ అబ్దో మెహదీని హత్య చేసిన కేసులో దోషిగా తేలింది. ఆమెకు మరణశిక్ష విధించడం, అప్పీల్ చేయడానికి ప్రయత్నించినప్పటికీ ఆమె శిక్షను యెమెన్ ఉన్నత న్యాయస్థానాలు సమర్థించాయి. ఆమె విడుదలకు ఇప్పుడు ఉన్న ఏకైక మార్గం ఏంటంటే.. యెమెన్ షరియా చట్టం ప్రకారం అనుమతించిన "బ్లడ్ మనీ" ఒప్పందం ద్వారా మెహదీ కుటుంబం నుండి క

## తక్కువ ఖర్చుతో హరిత ఇంధనం ఉత్పత్తి

గుంటూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి రాజధాని ప్రాంతంలోని నీరుకొండ ఎస్ఆర్‌ఎం యూనివర్సిటీలో శుక్రవారం జాతీయ స్థాయి గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్-2025 శుక్రవారం ప్రారంభమైంది. రెండ్రోజులపాటు జరిగే ఈ సదస్సును సిఎం చంద్రబాబు ప్రారంభించగా దేశ, విదేశాల నుంచి పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలు, గ్రీన్ హైడ్రోజన్‌పై పరిశోధనలు చేస్తున్న నిపుణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ వాతావరణ కలుషితం నుంచి బయటపడాలంటే గ్రీన్ హైడ్రోజన్ ఒక్కటే మార్గమన్నారు. తక్కువ ఖర్చుతో హరిత ఇంధనం తయారీ విరివిగా జరగాలని సూచించారు. యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పి.సత్యనారాయణన్ స్వాగతోపన్యాసం చేస్తూ గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోధనలతో పాటు ఉత్పత్తికి ముందుకు వచ్చే పరిశ్రమలకు సాంకేతిక సహకారం అందించేందుకు ఎస్ఆర్‌ఎం వర్సిటీ సిద్ధంగా ఉందన్నారు.

# పాల ప్యాకెట్లు కాదు కల్లు ప్యాకెట్లు




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 18

పాల ప్యాకెట్లలో కల్తీ కల్లు విక్రయిస్తున్న దుండగులు ఎస్వీఎస్ పేరుతో పాల ప్యాకెట్లు సృష్టించి వాటిలో కల్తీ కల్లు అమ్ముతున్న వ్యాపారులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని గుండ్ల పోచమ్మ, కండ్లకోయ, అయోధ్య నగర ప్రాంతాల్లో పాల ప్యాకెట్ల లాగా కనిపించే ప్యాకెట్లలో కల్తీ కల్లు విక్రయిస్తున్న వ్యాపారులు ఆకస్మిక దాడులు చేసి కల్తీ కల్లు విక్రయదారులను అరెస్టు చేసిన ఎక్సైజ్ శాఖ అధికారులు

# జూలై 23న విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి.

## వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు..
## విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ప్రజా ప్రతినిధుల ఇండ్లు ముట్టడిస్తాం



మహబూబాబాద్ జిల్లా జూలై 18(నివాస్ న్యూస్):

శుక్రవారం రోజున వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా సిపిఎం పార్టీ కార్యాలయంలో వాపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు. పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, సమస్యల వలయంలో సంక్షేమ హాస్టళ్లో కొట్టుమిట్టాడుతున్నాయని వర్షాకాలంలో వర్షం కురిస్తే చాలావరకు హాస్టల్ భవనాలు, పాఠశాల భవనాలు నాని కూలిపోయే ప్రమాదం ఉందని వాటిని వెంటనే కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. 8000 కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ పెండింగ్లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఇఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులంది ఇవ్వాలని, విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను కట్టడి చేయాలని అన్నారు. పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అనుమతి లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలను సీజ్ చేయాలని, అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థలలో షూ, టై, బెల్ట్, పాఠ్యపుస్తకాల దందా పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 23 నాడు జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని మహబూబాబాద్ జిల్లా సిపిఎం పార్టీ కార్యాలయంలో వాపక్ష విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ బందును జయప్రదం చేయవలసిందిగా తల్లిదండ్రులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జ్యోతిబాస్, పిడిఎస్యు జిల్లా నాయకులు ప్రేమ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాకేష్, పిడిఎస్యు నాయకులు బాలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి సిట్ అధికారుల షాక్.

## మిథున్ రెడ్డి అరెస్టుకు రంగం సిద్ధం



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 18

అరెస్ట్ వారెంట్ కోరుతూ విజయవాడ కోర్టులో సిట్ పిటిషన్. మిథున్ రెడ్డి అరెస్టుకు చట్టప్రకారం ముందుకెళ్తున్న సిట్.

# రైతులకు కావలసిన ఎరువులను తక్షణమే సరఫరా చేయాలి

## మాజీ ఎమ్మెల్యే.చిట్టెం రామ్మోహన్ రెడ్డి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల వివక్షత చూపిస్తే సహించే ప్రసక్తే లేదని మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద యూరియాకొరతకు నిరసనంగా నిర్వహించిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులను నిలువుగా మోసం చేసిందని ఆయన తెలిపారు గత పది రోజుల నుంచి యూరియాలేక రైతులు నానా ఇబ్బందులు పడుతూ క్యూ లైన్ లో పాసుబుక్కులు ఆధార్ కార్డులు తమ నిరాశనలను తెలియజేసిన ఈ ప్రభుత్వానికి ఏమాత్రం కనిపించడం లేదన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో కొమ్ముకై రైతులను కష్టాలపాలు చేయడం జరుగుతుందని ఇది తెలంగాణలో సాధ్యం కాదనే విషయాన్ని ఆయన గుర్తించుకోవాలని తెలిపారు గత కెసిఆర్ ప్రభుత్వ హాయంలో ఎప్పుడైనా రైతులకు ఏదైనా ఇబ్బంది కలిగిందా అని వారు అన్నారు రైతు సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా కేసీఆర్ ప్రభుత్వము రైతులకు కావలసిన ప్రతి విషయంలో ముందుచూపుతో పనిచేసిందని చెప్పారు ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు గుమ్మకై రైతులకు రావాల్సిన యురయ ఇతర ప్రాంతాలకు విక్రయిస్తున్నారని రైతులకు ఏ కష్టమొచ్చినా నియోజకవర్గంలో తను రైతు పక్షాన ముందు ఉంటాను అనే విషయం అధికార పార్టీ నాయకులు గుర్తించుకోవాలని ఆయన అన్నారు ప్రభుత్వంలో న అధికారుల ప్రజాప్రతినిధుల మెడలు వంచిరైతుల సమస్యల కోసం నిత్యం పోరాడుతానని చెప్పారు రైతుల పక్షాన మాట్లాడుతుంటే స్థానిక మంత్రి అజ్ఞానము చదువు ఏ మాత్రంలేని అవివేకుల తోటే ఏదో ఎదురు దాడి అంతమాత్రాన భయపడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు దీనివలన నీ స్థాయి తగ్గుత తప్ప మాకు ఎలాంటి నష్టం లేదని చెప్పారు అదృష్టవశాత్తు మంత్రి పదవి పొందిన మీరు ఈ నియోజకవర్గంలో అభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేస్తే దానికి ఎప్పటికీ మేము మద్దతు ఇస్తామని తెలిపారు చిల్లర మల్లార్ల అక్షరం జ్ఞానం లేని వాడితో మాట్లాడిస్తే నీ స్థాయి తగ్గుతుందని తెలిపారు నియోజకవర్గం ఏదైనా అభివృద్ధి సాధించిందంటే అది చిట్టెం కుటుంబం ద్వారా సాధ్యమైంది అనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు దిగత విమర్శలకు పాల్పడితే అదే స్థాయిలో తిరిగి సమాధానం చెప్పడం ఖాయమని చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు రాజుల ఆసిరెడ్డి మక్తల్ పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్న అనుమంతు సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కే ఎల్లారెడ్డి మహేశ్వర్ రెడ్డి శివరాజ్ పటేల్ మాజీ జెడ్పిటిసి అరవిందు సుధాకర్ కొత్త కాపు గోవర్ధన్ రెడ్డిదండు అయ్యప్ప సాయిలుగౌడ్ శివప్ప శంకర్ అన్వర్ హుస్సేన్ చదపురం అశోక్ కుమార్ గౌడ్ జుట్ల శంకరు బండారి ఆనందు జుట్ల సాగరు బెల్లం శ్రీనివాసులు కర్ని నారాయణరెడ్డి మారుతి గౌడు వసంత్ గౌడ్ రామకృష్ణారెడ్డి సంగమండ శ్రీనివాస్ రెడ్డి సత్య రెడ్డి శంకర్ రెడ్డి మహమూద్ మనన్ కె అంజనేయులు అశోక్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పవన్ కుమార్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# ఆయనో ఎక్సైజ్ డీఎస్పీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 18

వాహనాన్నిజిల్లా పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో కార్యాలయానికి నడిచి వెళ్లి వస్తున్నారు. మైలాడుదురై జిల్లా ఎక్సైజ్, ప్రోహిబిషన్ డీఎస్పీగా సుందరేశన్ గతేడాది నవంబరు నుంచి పనిచేస్తున్నారు. ఆయన బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి చట్టవ్యతిరేకంగా సారాయి తయారీ, అక్రమ తరలింపును అడ్డుకొంటున్నారు. ఇందుకు సంబంధించి సుమారు 1200 మందిపై కేసులు నమోదు చేసి వారిలో 750 మందిని జైలుకు తరలించారు. జిల్లాలో అనుమతి లేకుండా నిర్వహించిన 23 టాస్మాక్ బార్లకు సీలు వేశారు. సుందరేశన్‌కు జిల్లా పోలీస్ యంత్రాగం వాహనం కేటాయించింది. రెండు రోజుల కిందట మైలాడుదురై జిల్లాకు సీఎం రావడంతో ఎస్కార్ట్‌కు వాహనం అవసరమై సుందరేశన్‌ను అడగటంతో ఆయన నిరాకరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో టాస్మాక్ దుకాణాలకు సీల్ వేశారనే కారణం చూపి ఉన్నతాధికారులు సుందరేశన్‌ను మరో హోచోటుకు బందోబస్తుకు తరలించారు. ఆయన వాహనాన్ని జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆయన సుమారు ఒకటిన్నర కి.మీ. దూరంలోని కార్యాలయానికి నడిచి వెళ్లి వచ్చే దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

# పెట్రోల్ పోసి హత్యచేసిన కేసులో నిందితుడు అరెస్టు

నివాస్ న్యూస్ ప్రతినిధి

వినుకొండ : నూజెండ్ల మండలం ఐనవోలు గ్రామంలో ఈనెల 16వ తేదీన తెల్లవారుజామున భార్యాభర్తలపై పెట్రోల్ పోసి నిప్పంటించడంతోపాటు నీలబోయిన మంగమ్మ (54) మృతికి కారణమైన కేసులో నిందితుడు నీలబోయిన యలమందను అరెస్టు చేసినట్లు నరసరావుపేట డీఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మీడియాకు వివరాలను శుక్రవారం వెల్లడించారు. ఆయన వివరాల ప్రకారం.. నీలబోయిన పెద్ద శ్రీను, మంగమ్మ దంపతులు, వారి కొడుకూ కోడళ్లయిన బ్రహ్మయ్య, నాగమణి ఒకే ఇంట్లో ఉంటున్నారు. ఇంటి మరమ్మతుల కారణంగా వీరు 15 రోజుల నుండి ఇంటి ఎదురుగా ఉన్న వేముల వెంకటేశ్వర్లు పొలంలోని పొగాకు కొట్టంలో నివాసం ఉంటున్నారు. ఇంటి నిర్మాణం సమయంలో వివాదం రావడంతో పెద్ద శ్రీను మరదలు చిన్నమ్మాయి, భార్య మంగమ్మ, కోడలు నాగమణిల మధ్య గొడవ జరిగింది. చిన్నమ్మాయిని పెద్దశ్రీను దూషించడంతోపాటు కొట్టాడు. గతంలో పొలం విషయంలోనూ ఎలమందను తిట్టడంతో అతనిపై ఎలమంద కోపం పెంచుకున్నాడు. ఈ క్రమంలో పెద్ద శ్రీను, అతని భార్య మంగమ ఆరుబయట నిద్రిస్తుండగా ఈనెల 16న తెల్లవారుజామున వారిపై ఎలమంద పెట్రోలు పోసి నిప్పంటించి పారిపోయారు. క్షతగాత్రులను గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా కొద్దిసేపటికి మంగమ్మ మృతిచెందింది. పెద్ద శ్రీను ఇప్పటికీ ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నాడని డీఎస్పీ వివరించారు. ఎలమందును వినుకొండ రూరల్ సీఐ ప్రభాకర్, అయినవోలు, బండ్లమోటు ఎస్సైలు అయినవోలులో శుక్రవారం అరెస్టు చేసినట్లు తెలిపారు.

# 100 రోజుల ప్రణాళికలో 47వ రోజు ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని కాప్రా ఆశోక్ హాస్పిటల్ మరియు బోధి ఇన్స్టిట్యూట్ఆఫ్ మెడికల్ సైన్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు.....




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై,18 నివాస్ న్యూస్ ప్రతినిధి:- నాగారం పురపాలక సంఘంలో ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక - 47వ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా, నాగారం పురపాలకసంఘ పరిధిలోని బోగారం వార్డు ఆఫీస్‌లో 47వ రోజు ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని కాప్రా ఆశోక్ హాస్పిటల్ మరియు బోధి ఇన్స్టిట్యూట్ఆఫ్ మెడికల్ సైన్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్‌లో సానిటేషన్ సిబ్బంది సహా 50 మందికి పైగా స్థానికులు చురుకుగా పాల్గొన్నారు. శిబిరంలో కంటి, చెవి, దంత పరీక్షలు, ఈ సి జి ,బ్లడ్ షుగర్, బ్లడ్ ప్రెజర్, ఫిజియోథెరపీ వంటి ఆరోగ్య సేవలు అందించబడ్డాయి. అనుభవజ్ఞులైన వైద్యులు నిర్దిష్ట పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరం గ్రామస్థులకు ఆరోగ్యపరంగాఉపయోగపడటమే కాకుండా, వారి ఆరోగ్యంపై అవగాహన పెంచే దిశగా కీలకంగా నిలిచింది. ఇక 100 రోజుల ప్రణాళికలో భాగంగా నాగారం పరిధిలోని అన్ని వార్డుల వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు ప్రతిరోజూ వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో డీఈ సంతోష్ కుమార్, వార్డు ఆఫీసర్ ధర్మా రెడ్డి, ఇతరవార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు మరియు ఆశోక్ హాస్పిటల్, బోధిఇన్స్టిట్యూట్ఆఫ్ మెడికల్ సైన్స్ సిబ్బంది పాల్గొన్నారు.....

# సత్య సాయి సేవా సమితి సేవలు అభినందనీయం

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.






హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 18

శ్రీ సత్య సాయిబాబా సేవాసమితి ఆధ్వర్యంలో సమాజ అభివృద్ధికి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరువు పట్టణంలోని శాంతినగర్ కాలనీలో గల సత్య సాయి బాబా మందిరంలో గురు పూర్ణిమ పురస్కరించుకొని వంద రోజులపాటు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాల అభివృద్ధికి సత్య సాయి బాబా చేసిన సేవలు ప్రపంచవ్యాప్తంగా పేరు పొందాయని తెలిపారు. పటాన్చెరులో సత్యసాయి బాబా మందిరం నిర్మాణానికి సైతం గతంలో తాను సంపూర్ణ సహకారం అందించినట్టు గుర్తు చేశారు. గురు పూర్ణిమ ముగింపు ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 3 వేల మంది భక్తులను పుట్టపర్తి సత్యసాయి బాబా ఆశ్రమానికి తీసుకెళ్లేందుకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లోనూ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రామి రెడ్డి, గిరి, భక్తులు పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుపై మార్గదర్శకాలు విడుదల చేయాలి

## టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్

కురవి జూలై 18(నివాస్ న్యూస్):



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కురవి మండల శాఖ కార్యకర్తల సమావేశము మండల శాఖ అధ్యక్షులు గుండ్ల విజయకుమార్ అధ్యక్షతన సూధనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 210 పూర్వ ప్రాథమిక పాఠశాలలకు ఉత్తర్వులు ఇచ్చినదని కానీ వాటి ఏర్పాటుకు సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేయలేదన్నారు తక్షణమే మార్గదర్శకాలు విడుదల చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలన్నారు. ఇప్పటికే పూర్వ ప్రాథమిక స్థాయి పిల్లలు వివిధ పాఠశాలల్లో చేరారని ఇంకా ఆలస్యం చేయడం సరైన విధానం కాదని అన్నారు. పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రాథమిక పాఠశాలలో విలీనం చేస్తారా లేదా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేస్తారా మరి పాఠ్యాంశ బోధన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులేనా లేదా కొత్త ఉపాధ్యాయుల నియామకం జరుపుతారా తరగతుల నిర్వహణకు సంబంధించి నర్సరీ నుంచి యూకేజీ వరకా లేదా యూకేజీ మాత్రమేనా అనే విషయాలను స్పష్ట పరచకుండా ఉత్తర్వులు జారీ చేయడం సరియైన విధానం కాదని తక్షణమే ఈ అంశాలపై మార్గదర్శకాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో 33 జిల్లాలకు గాను 12 జిల్లాలలోనే ఏర్పాటు చేయడం మిగతా జిల్లాల ప్రజలను అవమానించడమేనని ఆదివాసి బిడ్డలకు కేంద్రమైన ములుగు జిల్లాలో ఒకే ఒక పాఠశాల ఏర్పాటు 42 శాతం గిరిజన జనాభా ఉన్న మహబూబాబాద్ జిల్లాకు ఒక్క పూర్వ ప్రాథమిక పాఠశాలను ఎంపిక చేయకపోవడం ఆదివాసి గిరిజన బిడ్డల చైతన్యానికి అడ్డుకట్ట వేయడమే అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఓదెల శివకుమార్, సీనియర్ బాధ్యులు గుగులోత్ వెంకన్న, దరావత్ వెంకన్న, చెన్నూరు శ్రీనివాస్, గోనె కార్తిక్ బందెల బాలరాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ లో డాక్టర్ మన్మోహన్ సింగ్ ని సన్మానించిన ఎంప్లాయ్ యూనియన్....




హనుమకొండ జిల్లా జులై 18 నివాస్ న్యూస్ ప్రతినిధి:- ఈరోజు వరంగల్ ఆర్టీసీ డిస్పెన్సర్ లో పనిచేస్తున్న డాక్టర్ వి. మన్మోహన్ సింగ్ ని మర్యాదపూర్వక0గా కలిసి వారి యొక్క వైద్యవృత్తిలో చేస్తున్న సేవలను మరియు ఆర్టీసీ కార్మికుల పట్ల వైద్యపరంగా చేస్తున్న సేవలను కొనియాడుతూ టి బి ఈ ఎస్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ పరకాల డిపో తరపున వారిని అభినందించినారు. కలిసిన వారిలో టి బి ఈ ఎస్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ పరకాల డిపో ప్రెసిడెంట్ లావుడియా గోవర్ధన్ నాయక్, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ పరకాల డిపో సెక్రటరీ ఈ.ఆర్ ప్రసాద్ వారి యొక్క సేవలను కొనియాడుతూ డాక్టర్ వి. మన్మోహన్ సింగ్ కి టీ బీ ఈ ఎస్ ఎస్డైరీ ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాజేష్, మిథిన్ లు కలిసి ఘనంగా అభినందించారు....

# ఇంటి గోడ మీద పడి ఇద్దరు కూలీలు మృతి





మంచిర్యాల్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 18

ఇంటి గోడ మీద పడటంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం బావనపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. కోటపల్లి ఇంటి గోడ మీద పడటంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం బావనపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన శ్రీనివాస్‌కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా పాత ఇంటిని కూల్చేవేసేందుకు కోటపల్లి మండలకేంద్రానికి చెందిన కూలీలు పని చేస్తున్నారు. శుక్రవారం ఇంటి కూల్చివేత పనులు చేస్తుండగా ఆ ఇంటి గోడ ఒక్కసారిగా రెడ్డి మధునయ్య, శేగం తిరుపతిల పైన పడటంతో తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే 108 అంబులెన్స్ లో చెన్నూర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. కూలీ పనులకు వెళ్లి ఇద్దరు మృతి చెందటంతో కోటపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. సంఘటన స్థలాన్ని కోటపల్లి ఎస్సై రాజేందర్ సందర్శించి వివరాలు సేకరించారు.

# ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్లుసీఎం సిద్ధూ కీలక నిర్ణయం



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 18

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్ విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారు. పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు. తమ నియోజవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు సరిపోవడం లేదని కర్ణాటక పార్టీ ఇంఛార్జి రణదీప్ సూర్జేవాలా వద్ద ఇటీవల ఎమ్మెల్యేలు మొరపెట్టుకున్నారు. బెంగళూరులోని పార్టీ ఆఫీస్‌లో విడివిడిగా ఒక్కో ఎమ్మెల్యే ఆయనతో మాట్లాడారు. నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటుపడుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దీనిపై అంతర్గతంగా జరిగిన చర్చ అనంతరం.. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేటాయింపుల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీంతో ప్రతి ఎమ్మెల్యే రూ.50 కోట్ల గ్రాంట్‌ను పొందనున్నారు.

ఇదిలా ఉంటే.. నిధుల విడుదలలో జాప్యంపై ఎమ్మెల్యేల్లో కొద్దికాలంగా తీవ్ర అసహనం నెలకొంది. ఈ విషయమై గత నెల కాగ్వాడ్ ఎమ్మెల్యే రాజు కగే.. సొంత ప్రభుత్వంపై బహిరంగంగా అసహనం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదని, ఈ వైఫల్యంపై తాను నిరాశ చెందానని విమర్శలు చేశారు. అలాగే రాజీనామాకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలోనే తాజా నిర్ణయం వెలువడింది.

ఇదిలా ఉంటే.. కొద్దిరోజులుగా కర్ణాటక రాజకీయాలు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతుండటం, అగ్రనాయకులు వాటిని తోసిపుచ్చుతున్న పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మరోపక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు కోసం ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలు బేరసారాలు మొదలుపెట్టారని భాజపా ఆరోపిస్తోంది. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు వాళ్లిద్దరూ సిద్ధంగా ఉన్నారని విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన వాదనను తోసిపుచ్చుతూ.. ఈ విధంగా స్పందించింది.

# హైడ్రాకు పేదలు,పెద్దలు ఇద్దరు సమానమే - రంగనాథ్




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 18

రాబోయే రోజుల్లో మరింత పటిష్టంగా హైడ్రా అక్రమార్కులు గుండెల్లో గుబులు పుట్టిస్తున్న హైడ్రా హైడ్రా ఏర్పడి ఏడాది పూర్తి జూలై 19, 2024 హైడ్రా ఏర్పాటు హైడ్రా ఏడాది పూర్తి సందర్భంగా సెలబ్రేషన్స్.

# కరీంనగర్ పోలీస్ పోలీస్ శాఖలో విషాదంపోలీస్ ట్రైనింగ్ సెంటర్ డిఎస్పీ మహేష్ గుండెపోటుతో మృతి





హుజురాబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 18

ప్రస్తుత హుజురాబాద్ ఏసిపి మాధవి భర్త ట్రైనింగ్ సెంటర్ డిఎస్పీ మహేష్ కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన సతీమణి మాధవి హుజురాబాద్ లో ఏసిపిగా పని చేస్తున్నారు. ఆదర్శ దంపతులుగా ఉన్న ఆ కుటుంబంలో హాట్ స్ట్రోక్ విషాదాన్ని నింపింది., హుజురాబాద్ లో తన భార్య ఏసిపి మాధవి వద్దకు వెళ్ళిన మహేష్ బాబు ఒక్కసారిగా గుండెపోటుకు గురి కావడంతో వెంటనే హుజరాబాద్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ప్రాణాలు కోల్పోవడంతో ఏసిపి మాధవి తో పాటు పోలీస్ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఎస్సై నుంచి ఇద్దరు ఒకేసారి సిఐ గా డీఎస్పీగా ప్రమోషన్ పొంది పలుచోట్ల పనిచేసి ఫ్రెండ్లీ పోలీసుగా పలువురి మన్ననలు అందుకున్నారు. డీఎస్పీ మహేష్ బాబు మృతితో సిపి గౌస్ ఆలం తో పాటు పలువురు పోలీసు అధికారులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపారు. ఏసిపి మాధవిని ఓదార్చారు.

# కేజీబీవీ స్కూలులో మౌలిక వసతులు కల్పించండి

## కావలి జడ్పి పాఠశాల సమీపంలోని పేదలకు పట్టాలు అందజేయండి




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 18

జడ్పి సమావేశంలో పలు సమస్యలు లేవనేత్తిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి 275 మంది విద్యార్థినులు ఉన్న కావలి కేజీబీవీ స్కూలులో మౌలిక వసతులు కల్పించాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కోరారు. శుక్రవారం నెల్లూరు జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి హాజరు కాగా, శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ, శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా కలెక్టర్ ఆనంద్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీన హాజరయ్యారు. దివంగత మాజీ జెడ్పీ చైర్మన్ బాలచెన్నయ్య కు సంతాపంతో ప్రారంభమైన సభ రాష్ట్ర విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడమే కాకుండా, తల్లికి వందనం పథకాన్ని అద్భుతంగా అమలు చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను అభినందిస్తూ కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ప్రతిపాదించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడంతో సభ ముగిసింది. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తల్లికి వందనం పథకానికి సంబంధించిన మండల స్థాయి వివరాలను పొందుపరచకపోవడం భావ్యం కాదన్నారు. అదేవిధంగా కావలి జడ్పీ ఉన్నత పాఠశాలకి చెందిన 9 ఎకరాల భూమిలో 2 ఎకరాల్లో 174 పేద కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ వారికి ఇంటి పట్టాలు లేవని సభ దృష్టికి తేగా, భూబదలాయింపుకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కొత్త విద్యుత్ మీటర్లు బిగించినందువల్ల కరెంట్ బిల్లులు పెరిగాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. గ్రామాల్లో సైతం త్రీ ఫేజ్ విద్యుత్ ఇస్తున్న ప్రస్తుత తరుణంలో విద్యుత్ లైన్లను పెరుగుపరచాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో మోహన్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ అవార్డు.. ప్రజలు, కార్మికులకు అంకితం

గుంటూరు : స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన 'సూపర్ స్వచ్ఛలీగ్ సిటీస్ 2024-25' పోటీల్లో గుంటూరు నగరపాలక సంస్థకు లభించిన ప్రతిష్టాత్మక అవార్డు నగర ప్రజలు, ప్రజారోగ్య కార్మికులకే అంకితమని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. గుంటూరు నగరానికి జాతీయ స్థాయిలో అవార్డు అందిన సందర్భంగా శుక్రవారం జిఎంసి కౌన్సిల్ హాల్లో మేయర్, కమిషనర్లు మీడియాతో మాట్లాడారు. మేయర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో గుంటూరు నగర ఖ్యాతిని చాటడంలో అధికారులు, ప్రజారోగ్య కార్మికుల కృషితో పాటు ప్రజల భాగస్వామ్యం తోడ్పడిందన్నారు. అతి తక్కువ కాలంలో గుంటూరు నగరంలో జాతీయ స్తాయిలో ర్యాంకు సాధించడం పట్ల ఇండోర్ అధికారులు కూడా వివరాలడిగి తెలుసుకున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో గుంటూరు నగరంలో వీధి దీపాలు, పారిశుధ్యం మెరుగుదల, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ ఏర్పాటు చేసి 10 ఏళ్లు నిండిన సందర్భంగా దేశంలో గతంలో ర్యాంక్‌లు వచ్చి, ప్రస్తుతం స్వచ్ఛత ప్రమాణాల్లో ఉన్నత స్థానంలో నిలిచిన 23 నగరాలను సూపర్ స్వచ్ఛ లీగ్ నగరాలుగా ప్రకటించిందని, వాటిలో 3 నుండి 10 లక్షల జనాభాలోపు నగరాల్లో గుంటూరు నగరపాలక సంస్థ నిలిచిందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, స్టేక్ హోల్డర్స్, ప్రజారోగ్య కార్మికుల సమిష్టి భాగస్వామ్యం, కృషితోనే గుంటూరు నగారానికి ఈ గుర్తింపు లభించిందన్నారు.

# కొత్తూరు-సిలో విద్యార్థులకు ఏకరూప టీ షర్ట్స్ టై బెల్ట్ లు విద్యా సామాగ్రి పంపిణీ





కురవి జూలై 18(నివాస్ న్యూస్)

శుక్రవారం రోజున తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా స్ఫూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్.సొసైటీ వీరశెట్టి వినోద్ సోమిరెడ్డిశ్వేత,సామ ఉమల సహకారంతో సీరోల్ మండలం కొత్తూరు సి ప్రాథమిక పాఠశాల నందు ఏకరూప టీ షర్ట్స్ పంపిణీ టై బెల్ట్ లు విద్యా సామాగ్రి విద్యార్థుల కు పంపిణీ చేయడం జరిగింది. సభాధ్యక్షులు సింగం మనోహర్ మనోహర్ మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు. స్ఫూర్తి ఎడ్యుకేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద నిరుపేద విద్యార్థులకు సహకారం అందుంచుటకు సంస్థ పని చేస్తుందనీ అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు బుధవారము, శనివారము వేసుకునే విధంగా ప్రోత్సహించాలనీ ప్రవేట్ పాఠశాల దీటుగా ఉండాలనె ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలొ చదివే విద్యార్థులు ఉండే విధంగా ఏకరూప టీ షర్ట్స్ టై బెల్ట్ లు అందించడం జరగిందనీ అన్నారు. ఈ కార్యక్రమము లో స్ఫూర్తి ఎడ్యుకేషన్ ప్రధానకార్యదర్శి మేకల కృష్ణయ్య హై స్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బి వీరన్న, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సభ్యులు, వీరిశెట్టి వినోద్,సామ ఉమ పాఠశాల ఉపాధ్యాయలు. అమితాబ్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాంపల్లి సునీత, కొత్త మల్లారెడ్డి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# హెచ్‌సీఏ అక్రమాల కేసు నిందితులపై సీఐడీ ప్రశ్నల వర్షం :


## ఉప్పల్ సీఐ సస్పెండ్

హైదరాబాద్, నివాస్ న్యూస్ జులై 18

హెచ్‌సీఏ అక్రమాల కేసులో సీఐడీ కస్టడీ విచారణ ప్రారంభమైంది. ఈ కేసులో అరెస్ట్ అయిన అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, ట్రెజరర్ శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కాంటె, శ్రీచక్ర క్లబ్ జనరల్ సెక్రెటరీ రాజేంద్ర యాదవ్, ఆయన భార్య శ్రీ చక్ర క్లబ్ ప్రెసిడెంట్ కవితను సీఐడీ కస్టడీకి తీసుకుంది. న్యాయవాది సమక్షంలో విచారణ కొనసాగుతోంది. ఫోర్జరీ కేసు, ఐపీఎల్ టికెట్ల వివాదం, హెచ్‌సీఏ నిధుల గోల్ మాల్‌పై జగన్‌మోహన్ రావును సీఐడీ ప్రశ్నిస్తోంది. ఆరు రోజులు పాటు నిందితులను విచారించేందుకు సీఐడీకి అనుమతించింది న్యాయస్థానం. ఈరోజు మొదటి రోజు నిందితులను సీఐడీ అధికారులు కస్టడీలోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. బీసీసీఐ నుంచి వచ్చిన నిధులు గోల్ మాల్‌పై జగన్‌వెూహన్ రావుతో పాటు నిందితులను సీఐడీ విచారిస్తోంది. శ్రీ చక్ర క్లబ్ ఏర్పాటు , ఫోర్జరీ చేసి ఎన్నిక అయిన విధానంపై సీఐడీ అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

సర్కార్ కసరత్తు

హెచ్‌సీఏ ప్రెసిడెంట్ నుంచి జగన్‌మోహరావును సస్పెండ్ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే బీసీసీఐకు



సర్కార్ లేఖ రాసింది. విజిలెన్స్ రిపోర్ట్‌ను కూడా బీసీపీఐకి అందజేసింది. హెచ్‌సీఏ ప్రస్తుత బాడీను రద్దు చేయాలని బీసీసీఐకు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది.

ఉప్పల్ సీఐ సస్పెండ్.

మరోవైపు.. హెచ్‌సీఏ స్కామ్ కేసుకు సంబంధించి ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ స్కామ్‌లో తలదూర్చిన నేపథ్యంలో సస్పెండ్ అయినట్లు సమాచారం. సీఐడీ వస్తున్నట్లు సమాచారాన్ని హెచ్‌సీఏ సెక్రెటరీ దేవరాజ్‌కు ముందుగా లీక్ చేసినందుకు సీఐను అధికారులు సస్పెండ్ చేస్తూ.. సీపీ హెడ్ క్వార్టర్స్‌కు అటాచ్ చేశారు..

# తెలంగాణలో స్కూళ్లకు వరుసగా మూడు రోజులు సెలవులు

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 18

తెలంగాణలోని విద్యార్థులకు, తల్లిదండ్రులు కీలక అలర్ట్.. రాష్ట్రంలో పాఠశాలలకు వరుసగా మూడు రోజులు సెలవులు రానున్నాయి. అది కూడా రేపటి నుంచి అనగా జులై 19 శనివారం నుంచే ఈ సెలవులు అమల్లోకి రానున్నాయి. జులై 19 నుంచి జులై 21 వరకు 3 రోజులు సెలవులు రాబోతున్నాయి. మరి వరుసగ సెలవులు ఎందుకు రానున్నాయి అంటే. జులై 19 శనివారం సాధారణంగా చాలా స్కూళ్లకు హాఫ్ డే వర్కింగ్.. అలానే ఫస్ట్ క్లాస్ లోపు పిల్లలకు శనివారం నాడు సెలవు. ఆతర్వాత జులై 20 ఆదివారం అన్ని స్కూళ్లకు సెలవు. ఇక జులై 21 సోమవారం కూడా తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు. ఎందుకంటే బోనాల పండుగ నేపథ్యంలో.. సర్కార్ జులై 21న విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. ప్రస్తుతం తెలంగాణలో బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయి. గత ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం బోనాలను అధికారిక పండుగగా గుర్తించింది. దీంతో ప్రతి ఏటా బోనాల సందర్భంగా రాష్ట్రంలోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నారు. అలానే ఈ ఏడాది జులై 21 సోమవారం నాడు బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించిది.

తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 2025 సెలవుల జాబితాలో బోనాను సెలవుగా ప్రకటించారు. ఈ లిస్ట్‌లో బోనాలు ఓ ఆప్షనల్ హాలీడే కాకుండా సాధారణ సెలవుగా ప్రకటించారు. అంటే రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలు (గవర్నమెంట్ మరియు ప్రైవేట్ పాఠశాలలు) తప్పనిసరిగా మూసివేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో




తెలంగాణలోని విద్యాసంస్థలన్నింటికి జులై 21 సోమవారం సెలవు. రేపటి నుంచి అనగా శనివారం నుంచి వరుసగా మూడు రోజులు సెలవులు రావడం విద్యార్థులకు శుభవార్తే కానీ.. వారిని పట్టుకోవడం తల్లిదండ్రులకు పెద్ద పరీక్ష అని చెప్పవచ్చు.

ఇదిలా ఉంటే జులై 23న కూడా తెలంగాణలోని విద్యాసంస్థలకు సెలవు అని వార్తలు వస్తున్నాయి. అందుకు కారణం.. జులై 23 బుధవారం నాడు వామపక్ష విద్యార్థి సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. కారణం.. తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఉద్యమబాట పట్టాయి. ప్రభుత్వ బడుల్లో, జూనియర్ కాలేజీల్లో శిక్షణా లోపాలు, టీచర్ల కొరత, మౌలిక సదుపాయాల కల్పన వంటి సమస్యల పరిష్కారం కోసం బంద్‌కు పిలుపునిచ్చారు. అలానే ప్రైవేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. దీంతో జులై 23న కూడా విద్యాసంస్థలకు సెలవు ఉండే అవకాశం ఉందంటున్నారు.

# మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.

బి ఆర్ ఎస్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం. మండల నాయకులు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ అన్నం పెట్టిన పార్టీకి సున్నం పెట్టిన ఏకైక వ్యక్తి చిట్టెం రామ్మోహన్ రెడ్డి అని, స్థానిక సంస్థల్లో రాజకీయ లబ్ధి కోసం, మంత్రివర్యులు వాకిటి శ్రీహరి పై వ్యాఖ్యలను ఖండిస్తూ, తనకి, తన తండ్రి కి రాజకీయ బిక్ష పెట్టిన, కాంగ్రెస్ పార్టీని విమర్శించడం దుర్మార్గమైన చర్యగా భావిస్తూ, అధికారం కోల్పోవడంతో, ఈరోజు కార్యకర్తలు గుర్తుకు రావడం జరిగింది, పది సంవత్సరాలు ఈ కార్యకర్తలను పట్టించుకోని నాయకుడు, అనునిత్యం ప్రజల శ్రేయస్ కోసం పని చేసే మంత్రివర్యులను విమర్శించడం తనకు తగదు, ఇకనుంచి మా నాయకుని చూసి నేర్చుకోవాలని, పార్టీ మారకుండా, కార్యకర్తల కోసం పనిచేస్తూ, ఈరోజు స్థాయికి ఎదగడం అనేది



ఒక్క మా మంత్రివర్యులు మాత్రమే సాధ్యం. ఇంకోసారి మా మంత్రివర్యులు పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే, కాంగ్రెస్ పార్టీ తగిన గుణపాఠం చెబుతుంది అని నాయకుల పేర్కొన్నారు. ఈ పత్రిక సమావేశంలో మండల నాయకులు పరమేష్, రహమతుల్లా, నల్గొండ శ్రీనివాసులు, తులసిరాజు యాదవ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల అస్మిక దాడులు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 18**

హైదరాబాద్ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బీబీ నగర్, సదాశివపేట, జడ్చర్లలో సోదాలు జరిగాయి. బీబీనగర్‌లో లెక్క చూపని రూ.61,430 నగదును స్వాధీనం చేసుకున్న ఏసీబీ.. 12 మంది ఏజెంట్లను గుర్తించింది. జడ్చర్లలో రూ.30,900, సదాశివపేటలో రూ.5,500 నగదును స్వాధీనం చేసుకుంది. జారీ చేయాల్సిన భారీగా రిజిస్ట్రేషన్ దస్త్రాలను సిబ్బంది తమ వద్దే ఉంచుకున్నట్లు ఏసీబీ నిర్ధరించింది. కార్యాలయాల్లో సీసీ కెమెరాలు లేనట్టు గుర్తించింది.

## ఈనెల 23న స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్?




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 18**

తెలంగాణలో ఈ నెల 23న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. దీనికి సంబంధించి అధికారులు ఏర్పాట్లు వేగవంతం చేస్తున్నారు. బిసి42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని భావిస్తోంది. అయితే ఆర్డినెన్స్ జారీ కాకపోతేను హస్తం పార్టీ తానే ముందుగా బిసిలకు 42 శాతం సీట్లు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

## 8వ ఎస్ ఐ పి బి సమావేశం వ ప్రాజెక్ట్ వివరాలు




8వ ఎస్ఐపీబీ సమావేశం - ప్రాజెక్టుల వివరాలు

| | సంస్థ పేరు | జిల్లా / ప్రాంతం | పెట్టుబడి(రూ.కోట్లలో) | ఉద్యోగాలు |
|---|---|---|---|---|
| 1 | ఫినామ్ పీపుల్ PVT. LTD | విశాఖపట్నం | ₹205 | 2,500 |
| 2 | శ్రీజా మహిళా ప్రొడ్యూసర్ కంపెనీ | చిత్తూరు | ₹282 | 1,400 |
| 3 | రెన్యూ వ్యోమన్ పవర్ LTD | కర్నూలు, నంద్యాల | ₹1,800 | 380 |
| 4 | రెన్యూ విక్రమ్ శక్తి PVT. LTD | కర్నూలు, నంద్యాల | ₹3,600 | 760 |
| 5 | JSW నియో ఎనర్జీ | కడప | ₹2,000 | 1,380 |
| 6 | PVS రామ్మోహన్ ఇండస్ట్రీస్ | శ్రీకాకుళం | ₹204 | 1,000 |
| 7 | PVS గ్రూప్ | విజయనగరం | ₹102 | 500 |
| 8 | ఆర్వీఆర్ PVT. LTD (PSP ప్రాజెక్టు) | నంద్యాల | ₹4,708 | 1,200 |
| 9 | ITC హోటల్స్ LTD | విశాఖపట్నం | ₹328 | 1,100 |
| 10 | లాన్సమ్ లీజర్స్ | విశాఖపట్నం | ₹86 | 720 |
| 11 | స్టార్ టర్న్ హోటల్స్ LLP | తిరుపతి | ₹165 | 280 |
| 12 | గ్రీన్ ల్యామ్ LTD | నాయుడుపేట | ₹1,147 | 1,475 |
| 13 | యాక్సిలెంట్ ఫార్మా | శ్రీసిటీ, తిరుపతి | ₹1,358 | 1,770 |
| 14 | అగస్త్య ఎనర్జీ ఇండస్ట్రీస్ LTD | కర్నూలు (SOLAR CELL/ PV MODULES) | ₹6,933 | 2,138 |
| 15 | JSW AP స్టీల్ ప్లాంట్ కడప | కడప (2 ఫేజ్‌ల్లో) | ₹4,500 | 2,500 |
| 16 | రెన్యూ ఫోటో వోల్టాయిక్ PVT. LTD | అనకాపల్లి | ₹3,700 | 1,200 |
| 17 | లారస్ ల్యాబ్స్ రాంబిల్లి | అనకాపల్లి | ₹5,630 | 6,350 |
| 18 | లులూ మాల్స్ ఇంటర్నేషనల్ | విశాఖ, విజయవాడ | ₹1,222 | 1,500 |
| 19 | ఏస్ ఇంటర్నేషనల్ (డైరీ) | కుప్పం, చిత్తూరు | ₹1,000 | 2,000 |
| 20 | బ్రాండిక్స్ ఇండియా (SEZ) | అచ్యుతాపురం అనుమతి మాత్రమే - | | |
| 21 | వీఎస్ఆర్ సర్కాన్ | శ్రీకాకుళం | ₹39 | 246 |
| 22 | అవిశా ఫుడ్స్ & ఫ్యూయెల్స్ | మల్లవల్లి, కృష్ణా | ₹500 | 500 |

మొత్తం
- పెట్టుబడి విలువ: ₹39,473 కోట్లు
- ఉద్యోగాలు: 30,899
- ప్రాజెక్టులు: 22
- రంగాలు: పరిశ్రమలు, ఇంధనం, పర్యాటకం, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 18**

ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన, పర్యాటక రంగాలకు సంబంధించిన హొరూ.39,473 కోట్ల విలువైన 22 ప్రాజెక్టులకుహొహొసీఎం చంద్రబాబు గారి అధ్యక్షతన జరిగిన 8వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం తెలిపారు. పారిశ్రామిక వికేంద్రీకరణకు నిదర్శనంగా శ్రీకాకుళం నుండిహొచిత్తూరు వరకు శ్రీసిటీ నుండి కర్నూలు వరకు అన్ని ప్రాంతాలలో ఈ ప్రాజెక్టులుహొఏర్పాటు కానున్నాయి.

## ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కుల సాధన కొరకు పోరాటాలే శరణ్యం:టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ.రాంబాబు





**నివాస్ న్యూస్ ఆళ్లపల్లి**

ఆళ్లపల్లి మండల కేంద్రంలో జరిగిన టిపిటిఎఫ్ మండల శాఖ సమావేశంలో సమావేశమునకు మండల కమిటీ అధ్యక్షులు బానోత్ భోజ్య అధ్యక్షత వహించగా,టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగరాంబాబు ప్రసంగిస్తూ, ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం శాంతియుతమైన మరియు వ్యూహాత్మకమైన పోరాటాలే ప్రస్తుతం ఏకైక మార్గమని అన్నారు. ప్రభుత్వానికి పునరాలోచన కలిగించేలా ఉద్యమాలను ఉ ధృతం చేయవలసిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో క్రింది దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించనైనది. ఈనెల 23,24 తేదీలలో మండల తహసీ ల్దారు ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి వినతి పత్రాలు సమర్పణ  ఆగస్టు 1 జిల్లా కేంద్రంలో ఉ పాధ్యాయుల ధర్నా  ఆగస్టు 23న ధర్నా చౌక్ హైదరాబాదు నందు మహా ధర్నా నందు పి ఆర్ సి,డి ఏ లు మరియు పెండింగ్ బిల్లులు పలు కీలక అంశాల సాధన కోసం ఉపాధ్యాయ సంఘాలు చిత్తశుద్ధితో కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఈసం ముత్తయ్య, బి.రవి, రమేష్,కుమార్ రాజా, సంపత్,బావ్ సింగ్, రామయ్య,తులసిరామ్,చిన్న, శ్రీను,రాము,రవితదితరులు పాల్గొన్నారు.


## అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వములోనే సాధ్యం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 18**

రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోనే సాధ్యమవుతుందని ఇచ్చిన హామీలను నూరు శాతం అమలు పరిచేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం 7 గంటలకు రాజులకండ్రిగ గ్రామంలో సుపరిపాలన–తొలి అడుగు కార్యక్రమం లోవర్షం కురుస్తున్న మహిళలు కర్పూర హారతులు పట్టి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికిన మహిళలు. మడిబాక పంచాయతీ రాజులకండ్రిగ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఏర్పేడు మండలాధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా,పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం గురించి ఆరా తీశారు.గ్రామస్థులు ఈ ప్రభుత్వంలో మాకు అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.ఏర్పేడు మండల యూనిట్ ఇంచార్జ్,మడిబాక గ్రామపంచాయతీ  సర్పంచ్ రవి నాయుడు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15 వతేది నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకంను ఎన్ డి ఏ ప్రభుత్వంతోనే సాధ్యమౌతుందని ఆయన తెలిపారు. రాజుల కండ్రిగ టిడిపి క్లస్టర్ గుండ్రాజు మురళి మాట్లాడుతూ గతంలోపంచాయతీ లో ఏదైనా అభివృద్ధి జరిగిందంటేచంద్రబాబు నాయుడు హయాంలో జరిగిందని అన్నారు.మాకు నీటి సమస్య ఉందని ఎం.ఎల్.ఎ కి తెల్పగా స్పందించి అధికారుల తో మాట్లాడి బోర్ పాయింట్ వేయించి అప్పటి కప్పటికే మోటార్ బిగించిన ఘనత టీడీపీదేనన్నారు. ఈ కార్యక్రమంలో ధనంజయ నాయుడు, మోహన్ నాయుడు, సూపరాజు సుబ్రమణ్యం రాజు, కడివెల్ల పట్టాభిరాజు, సాంబశివరాజు, మాధవ రాజు,కడి వళ్ళ వరదరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏపీలో ఉచిత గ్యాస్ సిలిండర్లపై కూటమి సర్కార్ కీలక నిర్ణయం



**అమరావతి నివాస్ న్యూస్ జూలై 18**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీపం 2 పథకంలో కీలక మార్పు చేసింది. ఇకపై లబ్ధిదారులు గ్యాస్ సిలిండర్ బుక్ చేస్తే చాలు. రాయితీ డబ్బులు ముందుగా ఖాతాల్లో జమ అవుతాయి. ముందుగా డబ్బులు చెల్లించే అవసరం ఇక లేదు. ప్రస్తుతం ఈ విధానాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లోని ఆరు గ్యాస్ ఏజెన్సీల పరిధిలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. ఇది విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమస్యలు పరిష్కరించలి

### ప్రభుత్వ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి  వరక అజిత్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ జూలై 18**

అశ్వాపురం మండలం, అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్  భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెమినార్ ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్  మాట్లాడుతూ. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని  డిమాండ్ చేశారు. కళాశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పేద గిరిజన విద్యార్థులని  ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలపై దృష్టి సారించాలని ' కళాశాలలో సరైన ప్రయోగశాలలు  కెలపోవడం వాళ్ళ విద్యార్థులు  ప్రయోగాలకు దూరమై  వాళ్ల మేధస్సును కోల్పోతున్నారు అని  అందువల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులు వెనుకంజలో ఉంటున్నారని విద్యా సంవత్సరం ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్య వాళ్ళ  విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని  కళాశాలలలో క్లాస్ రూమ్ లో ఫాన్స్, మరుగుదొడ్లు, ప్రహరీగోడలు సరిగ్గా లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారు. వర్షాకాల నేపథ్యంలో కళాశాలల భవనములు శిథిలావస్థలకు వచ్చాయని ' సమస్యల వలయంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరయని విద్యార్థులు  ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదవక పోవడం అడ్మిషన్లు కరువు అవడం, వీటికి ప్రధాన కారణం అని  అజిత్ అన్నారు ఇప్పటికైనా జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నత అధికారి డి ఏ ఈ ఓ : హెచ్ వెంకటేశ్వర్లు' స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్యను విద్యార్థులకు అందేలా చూడాలని  ప్రభుత్వ కళాశాలల సమస్యలు పరిష్కరించాలని లేనియెడల అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు,

ఈ కార్యక్రమంలో  ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు,ఈనపల్లి సిద్ధార్థ, పరిదల నిఖిల్, మమతా సమతా గీతా కళ్యాణి  అఖిల్ శ్యామ్ వంశీ తదితరులు పాల్గొన్నారు..

## 48 గంటల్లో తెలంగాణలో ఏడుగురు గురుకుల విద్యార్థులు మృతి

### విద్యాశాఖ మంత్రిగా విఫలమైన రేవంత్ రెడ్డి





సూర్యాపేట – నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని తనుషా మహాలక్ష్మి ఆత్మహత్య మహాబూబ్ నగర్ – మల్దకల్‌లో ఇంటర్ చదవడం ఇష్టంలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన హరికృష్ణ అనే ఇంటర్ విద్యార్థి స్టేషన్‌ఘన్‌పూర్ మహాత్మాజ్యోతి బాపూలే రెసిడెన్సియల్‌లో వాకింగ్ చేస్తుండగా గుండెపోటు వచ్చి కిందపడి.. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిన మణితేజ అనే విద్యార్థి యువకుడి వేధింపులు భరించలేక వికారాబాద్ జిల్లా పరిగి మండలం యబాజీగూడకు చెందిన కేజీబీవీ విద్యార్థిని ఆత్మహత్య పాలమాకుల కేజీబీవీలో పదో తరగతి చదువుతున్న నవీంద్ర (16) అనే విద్యార్థిని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేటలో గురుకులంలో ఉండడం ఇష్టం లేక.. వసతి గృహంపై నుంచి దూకి పారిపోయేందుకు యత్నించి ప్రాణాలు కోల్పోయిన సంధ్య అనే విద్యార్థిని యాదాద్రి భువనగిరి జిల్లా గుండాలలో ఆశ్రమ పాఠశాలలో నాలుగు రోజులుగా తీవ్రజ్వరంతో బాధపడుతూ భాను ప్రకాష్(13) అనే విద్యార్థి మృతి

## మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి..

### రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..







**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ది.18.07.2025 ఖమ్మం జిల్లా వెలుగుమట్ల పార్క్ నందు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ మరియు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారితో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని, స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని అన్నారు.. ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో తెలంగాణ లోని నిరుపేద కుటుంబాలకు నేడు సోంత ఇంటి కల నెరవేరిందని ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారికి వెన్నుదన్నుగా ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు.. ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు.. అర్హులైన లబ్ధిదారులందరికి నూతన రేషన్ కార్డులు అందించామని,ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చే భాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు..

## పవన్ బిగ్ డెసిషన్..త్వరలో ఇంటింటికీ జనసేన



అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి  ఏపీ రాజకీయాల్లో కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. డిప్యూటీ సీఎం పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. చాలా రోజుల తరువాత పార్టీ పైన పవన్ ఫోకస్ చేసారు. ఎన్నికల్లో 21 స్థానాలు గెలిచిన తరువాత పార్టీ ప్లీనరీ మినహా కీలక సమావేశాలు జరగలేదు. ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు పూర్తి కావటంతో క్షేత్ర స్థాయిలో పరిస్థితులపై సర్వే నివేదికలు తెప్పించుకున్నారు. పరిస్థితి అర్దం చేసుకున్నారు. దీంతో, ఒక నిర్ణయానికి పవన్ వచ్చారు. అందులో భాగంగా కొత్త కార్యాచరణ సిద్దం చేస్తున్నారు. ఈ నిర్ణయం ఇప్పుడు కూటమి లో కీలక మలుపుగా మారనుంది.

పవన్ నిర్ణయంతో

డిప్యూటీ సీఎం పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. 2024 ఎన్నికల్లో కూటమిలో భాగస్వామిగా 21 సీట్లకే జనసేన పరిమితం అయింది. పోటీ చేసిన రెండు ఎంపీ, 21 అసెంబ్లీ స్థానాల్లోనూ పార్టీ విజయం సాధించింది. పవన్ తో సహా మరో ఇద్దరు మంత్రులు అయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి 13 నెలలు పూర్తయింది. మరి కొద్ది నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికల దిశగా కసరత్తు జరుగుతోంది. అటు బీజేపీ ఏపీ కేంద్రంగా తమ బలం పెంచుకునే వ్యూహాలను అమలు చేస్తోంది. టీడీపీ ఇప్పటికే ఏడాది పాలన లో తమ సక్సెస్ వివరిస్తూ తొలి అడుగు పేరుతో తమ పార్టీ నేతల ను ప్రతీ ఇంటికి పంపిస్తోంది. ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన దూరంగా ఉంటున్నాయి. మరో 15 ఏళ్ల కూటమి కొనసాగుతుందని చెబుతున్న పవన్ ఇప్పుడు ఆసక్తి కర అడుగులు వేస్తున్నారు.


## మంగళగిరి ఎయిమ్స్‌లో అత్యాధునిక యూనిట్స్ ప్రారంభం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 18**

మంగళగిరి మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్)లో అత్యాధునిక ఎన్ఐసీయూ, పీఐసీయూ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం ఈరోజు జరిగింది. ఐపీడీ బ్లాక్‌లోని 3వ అంతస్తులో కొత్తగా స్థాపించిన పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పి ఐ సి యు), నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ ఐ సి యు) కాంప్లెక్స్ ని ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్ ప్రారంభించారు. డీన్ అకాడెమిక్స్, మెడికల్ సూపరింటెండెంట్, జాయింట్ మెడికల్ సూపరింటెండెంట్, ఫ్యాకల్టీ సభ్యులు, నర్సింగ్ సిబ్బంది సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ పీడియాట్రిక్స్ బృందానికి ప్రొఫెసర్ అహంతెం శుభాకాంక్షలు తెలిపారు. ఈ అత్యాధునిక పి ఐ సి యు ఎన్ ఐ సి యు కాంప్లెక్స్, అధునాతన లైఫ్-సపోర్ట్ సిస్టమ్‌లు, ఆధునిక పర్యవేక్షణ సాంకేతికతలతో అమర్చారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న నవజాత శిశువులు, పిల్లలకు సమగ్రమైన, 24 గంటల ఇంటెన్సివ్ కేర్‌ను అందిస్తుంది. పిల్లల ఆరోగ్యానికి సంబంధించి అధిక-నాణ్యత, ప్రత్యేక సంరక్షణను అందించడంలో దాని నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుంది.

## ఒడిశాలో పృథ్వీ-2, అగ్ని-1 టెస్ట్ ఫైరింగ్ సక్సెస్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 18**

ఒడిశాలోని చాందీపూర్‌లో పృథ్వీ-II, అగ్ని-I బాలిస్టిక్ క్షిపణుల పరీక్షలు విజయవంతమయ్యాయి. పృథ్వీ-II క్షిపణి 500 కిలోల వార్‌హెడ్‌తో 350 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని ఛేదించగలదు. అగ్ని-I 1,000 కిలోల పేలోడ్‌ను మోసే సామర్థ్యంతో 700 నుంచి 900 కిలోమీటర్ల పరిధిలో లక్ష్యాలను కొట్టగలదు. ఈ ప్రయోగాలు దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేశాయి.

## తెలంగాణలో ఇంజినీరింగ్ బి-కేటగిరీ సీట్ల భర్తీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 18**

తెలంగాణలో ఇంజినీరింగ్ కళాశాలల బీ కేటగిరీ సీట్ల భర్తీ ప్రక్రియ జూలై 19 నుంచి ప్రారంభం కానుంది. ఆగస్టు 10లోగా ప్రవేశాలు పూర్తి చేయాలని ఉన్నత విద్యామండలి పేర్కొంది. కన్వీనర్ కోటా కింద 70% సీట్లను ప్రభుత్వం కౌన్సెలింగ్ ద్వారా భర్తీచేస్తున్న సంగతి తెలిసిందే. మిగిలిన 30 శాతాన్ని బీ కేటగిరీగా పిలుస్తారు. రాష్ట్రంలో గత ఏడాది సుమారు 28 వేల మంది బీ కేటగిరీ ప్రవేశాలు పొందారు.

## నేను నారా లోకేష్‌ను కలవలేదు కేటీఆర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 18**


లోకేష్‌ను చీకట్లో కలిశాను అని రేవంత్ రెడ్డి గాలి గన్నయ్య మాటలు మాట్లాడుతున్నాడు నేను ఏది చేసినా బాజప్తా చేస్తా బేజాప్తా చేయను లోకేష్ నా తమ్ముడు లాంటి వాడు ఒకవేళ కలిస్తే తప్పేంటి.. లోకేష్ ఏమైనా రేవంత్ రెడ్డి సంచులు మోసిన దొంగ కాదుగా, లోకేష్ నీలాగా చదువు రాని వాడు కాదుగా లోకేష్ మీ పెద్ద బాస్ కొడుకే కదా ఏదో దావూద్ ఇబ్రహీం, గుండా చీకట్లో కలిశాను అని ప్రచారం చేస్తున్నవ్ ఏందిరా హౌలా - కేటీఆర్

## నకిలీ ఈ-చలాన్ వెబ్‌సైట్‌ల గురించి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిస్తున్నారు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 18**

ఆన్‌లైన్‌లో చలామణి అవుతున్న నకిలీ ట్రాఫిక్ ఈ-చలాన్ వెబ్‌సైట్‌ల గురించి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిక జారీ చేశారు, పౌరులు అధికారిక సైట్, echallan.tspolice.gov.in ద్వారా మాత్రమే చెల్లింపులు చేయాలని కోరారు. echallanstspolice.in వంటి మోసపూరిత వెబ్‌సైట్‌లు చట్టవిరుద్ధమైన చెల్లింపులను అంగీకరిస్తున్నట్లు సమాచారం. ఏదైనా అనధికారిక ప్లాట్‌ఫామ్‌లలో చెల్లింపులు చేయవద్దని పోలీసులు గట్టిగా సలహా ఇస్తున్నారు. ట్రాఫిక్ జరిమానాలను అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే ధృవీకరించాలని మరియు ఏదైనా అనుమానాస్పద లేదా నకిలీ వెబ్‌సైట్‌లను హైదరాబాద్ సిటీ పోలీసులకు నివేదించాలని పౌరులను ప్రోత్సహిస్తున్నారు. ఫిర్యాదు చేయడానికి, వ్యక్తులు 1930కి కాల్ చేయవచ్చు. ట్రాఫిక్ జరిమానాలకు సంబంధించిన ఆన్‌లైన్ చెల్లింపు మోసం నుండి ప్రజలను రక్షించడం ఈ హెచ్చరిక లక్ష్యం.

## లంచం డిమాండ్ చేసిన డిప్యూటీ తాసిల్దార్ పై కేసు నమోదు



**సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్ జూలై 18**

సిద్దిపేట జిల్లా ములుగు మండలం తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తాసిల్దార్ ఏలగందుల భవానిపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)అధికారులు కేసు నమోదు చేశారు. పిఆర్ గారిని బంధువు పేరు మీద పట్టాదారు పాస్బుక్ జారీ చేయడానికి వేసిన దరఖాస్తు ప్రాసెస్ చేయాలంటే రెండు లక్షల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి నుంచి ఈ మేరకు సమాచారాన్ని అందుకున్న అనంతరం ఎసిబి అధికారులు విచారణ చేపట్టి ఎలగందుల భవానిపై కేసు నమోదు చేశారు

తెలంగాణ ప్రభుత్వం అవినీతిని నివారణకు కట్టుబడి ఉన్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు ఈ సందర్భంగా వారు ప్రజలకు ఒక ముఖ్యమైన విజ్ఞప్తి చేశారు ఏమైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే వెంటనే తెలంగాణ అవినీతినిధులతో శాఖను సంప్రదించండి

టోల్ ఫ్రీ నెంబర్ 1064

వాట్సాప్ నెంబర్ 94404461006

ఫేస్బుక్ :@Telangana ACB

Ex: Twitter:@Telangana ACB

Website: acb Telangana gov. in

ఫిర్యాదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని అధికారులు హామీ ఇచ్చారు

## 30,000 లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కిన సహాయ కార్మిక అధికారిణి



**మంచిర్యాల్ జిల్లా నివాస్ న్యూస్జులై 18,**

మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి: మృత ఉద్యోగి సహజ మరణ దావా మరియు అంత్యక్రియల ఖర్చుల మంజూరుకు సంబంధించి దరఖాస్తును ప్రాసెస్ చేయడానికే రూ. 30,000 లంచం తీసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ అవినీతి ఘటనలో బెల్లంపల్లి లోని సహాయ కార్మిక కార్యాలయంలో పనిచేస్తున్న సహాయ కార్మిక అధికారిణి పాకా సుకన్య, ఆమె ప్రైవేటుగా పెట్టుకున్న సహాయకురాలు మోకినేపల్లి రాజేశ్వరి లు పట్టుబడ్డారు. ఫిర్యాదుదారురాలి భర్త మృతిచెందిన నేపథ్యంలో ప్రభుత్వ విధాన ప్రకారం సహజ మరణ దావా మరియు అంత్యక్రియల ఖర్చుల కోసం ఫైలు అధికారి వద్దకు వెళ్లిన ఆమెకు, దానిని పై అధికారుల అనుమతి కోసం పంపేందుకు రూ. 30,000 లంచం డిమాండ్ చేశారు. దీనిపై బాధితురాలు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ACB) ను సంప్రదించగా, అధికారులు ఉచ్చులో పడేలా ఏర్పాటు చేసి ఇద్దరినీ పట్టుకున్నారు.

ప్రజలకు ACB విజ్ఞప్తి:

ఒకవేళ ఏ ప్రభుత్వ ఉద్యోగి లేదా అధికారి లంచం అడిగినట్లయితే, వెంటనే తెలంగాణ అవినీతి నిరోధకశాఖను సంప్రదించండి:

టోల్ ఫ్రీ నంబర్: 1064

వాట్సాప్: 9440446106

వెబ్‌సైట్: acb.telangana.gov.in

ఫేస్‌బుక్: Telangana ACB

ఎక్స్ (Twitter): @TelanganaACB

ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ACB హామీ ఇస్తోంది. ప్రజల సహకారంతో అవినీతిని నిర్మూలించేందుకు ఇది ఒక ముఖ్యమైన అడుగు కావొచ్చు.

# ఎంతటి వారైనా మాట ఇచ్చి తప్పితే మోసగాళ్లే

**ఇక మోసపు మాటల రాజకీయం చెల్లవు**

**చుంచు కుమార్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా ధర్మ పార్టీ**

హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ఎ జూలై 18

"నాయకులు మాయ మాటలు చెబితే… ప్రజలారా నిలదీయండి!"

"మాట తప్పే నాయకుల పయనం –
బానిసత్వం గల సామాజిక శవం!"
ఇక మోసపు మాటలు కాదు
బూటకపు హామీలకు బలి కావాల్సిన అవసరం లేదు
ప్రజలే కేంద్రంగా ం ప్రజలే నాయకులుగా మారాల్సిన సమయం వచ్చింది!
"ప్రశ్నించకుంటే ప్రగతి లేదు –
పోరాడకుంటే ప్రజాస్వామ్యం లేదు!"
చుంచు కుమార్
జూలై 18న ప్రజలకు గట్టిగా చైతన్య శంఖం
మోగించారు ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర
అధ్యక్షులు చుంచు కుమార్.
ఇది ఒక సాధారణ ప్రకటన కాదు…
ఇది ప్రజా చైతన్యానికి బీజం,
రాజకీయ వికాసానికి బలం!
శ్రీశ్రీ – వేమన స్ఫూర్తితో:
"నీ బానిసత్వాన్ని నీవే పోగొట్టుకోవాలి!"
"నీతితో రాజకీయం నడిపేవాడు నాయకుడు
మాయతో నడిపేవాడు మోసగాడు!"
ప్రజల శక్తికి నాయకుని హెచ్చరిక:
"ప్రభుత్వం తప్పు చేస్తే మౌనం కాకండి – ప్రశ్నించండి!"
"ప్రజలే ప్రభువు – ఓటు హక్కే వజ్రాయుధం!"
"ప్రతి ఒక్కరూ నాయకత్వానికి అర్హులే –
చైతన్యం ఉంటే చాలు!"
మేధావుల రాజకీయం – నేటి యువతకు అవసరం
"చదువు ఉన్న నాయకుడు జెండా ఎత్తితే –
సమాజం మారుతుంది!"
"కులమతాల ఆధారంగా అధికారంలోకి
వచ్చేవాడు – దేశానికి భయం!"
అసెంబ్లీలు అనుభవం లేని వారికోసం కాదు
ప్రజల పక్షాన నిలిచే మేధావుల వేదికగా మారాలి!
ప్రజాధర్మ పార్టీ ప్రతిపాదన:
విద్వత్తుతో కూడిన నాయకత్వం
మాటకు నిలిచే హామీలు
ప్రజలే కేంద్రంగా మార్పు పథం
ప్రజలే నాయకులు – ప్రశ్నిస్తే విజయ గాథలు!
"ఓటు ఓ ఆయుధం – దాన్ని నీతికి వినియోగించు!"
"ప్రభుత్వాన్ని నమ్మవద్దు – ప్రశ్నించండి!"



విద్యార్థులకు పిలుపు:
"విద్య చేతిలో ఉంటే – రాజకీయ మార్గదర్శకుడవుతావు!"
"మౌనం చెరసాల – ప్రశ్నించడం స్వేచ్ఛ శాల!"
యువతకు స్పష్ట సందేశం:
"ఇది మీ కాలం – ఆవేశాన్ని ఆలోచనగా మార్చండి!"
"పాలకుడై మారండి – పర్యవేక్షకుడిగా ఉండకండి!"
ప్రజాధర్మ పార్టీ = ప్రజల ధర్మం ం ప్రజల
శక్తి ం ప్రజల ప్రశ్న
ఇది కులమతాలకు ప్రత్యామ్నాయం
ఇది హామీలకే కాదు – కార్యాచరణకు కట్టుబాటు
ఇది అధికారం కోసం కాదు – ఆదర్శం
కోసం నడిచే యాత్ర
ప్రజాధర్మ తాత్త్వికత:
"నాయకుడు నమ్మకమైన వాడై ఉండాలి
మాట తప్పని మాటలతో ఉండాలి
ప్రజల కోసం పోరాడే మనసున్న వాడై ఉండాలి
ఇలాంటిదే ప్రజాధర్మం – ప్రజల ఆకాంక్షకు నిలయం!"
మీరు చదువుకున్నవారైతే – రాజకీయాల్లోకి రండి
మీరు ప్రశ్నించగలిగేవారైతే – ప్రభుత్వాన్ని నిలదీయండి
మీరు మార్పుకు ఆకాంక్షిస్తే – ప్రజాధర్మాన్ని నమ్మండి!
ఇది కథ కాదు – కదలిక!
ఇది ప్రకటన కాదు – ప్రజల పునర్జన్మ పిలుపు!
ఇది మార్పుకు మొగ్గ – ప్రజాధర్మ పార్టీ దిశ!
అంతిమంగా:
ప్రజల చేతిలో చైతన్యమే ఆయుధం
ఆ చైతన్యానికి మార్గం చూపించేది ప్రజాధర్మ పార్టీ!

## తెలంగాణ - అవినీతి అధికారుల క్షేత్రమైందా..?

**"వాడికి కొంచెం పదవి ఇస్తే - దేశమంతా దోచుకునే ధైర్యం!"**

**"ప్రభుత్వం మౌనమైతే - ప్రజల శ్వాస గుండె పట్టేస్తుంది!"**

**చుంచు కుమార్ ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు**

**హైదరాబాద్ -ప్రత్యేక వార్తా విశ్లేషణ**
**నివాస్ న్యూస్ జూలై 18:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ప్రజల కలల ఫలితం.

కానీ ఈరోజు తెలంగాణ ప్రజల నోళ్లలో ఉన్న ప్రశ్న ఇది:

"ఈ రాష్ట్రం అవినీతికి గూటా..? అధికారులకు అడ్డుగోడగా నిలిచే ప్రభుత్వం కావాలన్నదే మా డిమాండ్!"

ప్రజాపాలన ప్రభుత్వంలో అవినీతి అధికారుల పెంపకం?

గత పాలకుల కంటే ఎక్కువగా ప్రజాపాలన పేరుతో నడుస్తున్న ప్రభుత్వం కింద

గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారుల అక్రమ వసూళ్ల సంఖ్య పెరుగుతోంది

ప్రజలకు అవసరమైన సేవల కోసం వందలు కాదు – వేల, లక్షల రూపాయలు వసూలు చేస్తూ దోపిడీ పాలన కొనసాగుతోంది

ప్రజల ప్రశ్నలు – పాలకులకు హెచ్చరిక!

"అవినీతి అధికారులను శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగించడంలో ప్రభుత్వం ఎందుకు వెనుకడుగు వేస్తోంది?"

"ప్రజలపై అక్రమంగా వసూలు చేసిన అధికారులపై విచారణ ఎందుకు జరగదు?"

"రహస్య ఫిర్యాదుల వ్యవస్థ ఎందుకు ఏర్పాటు చేయడం లేదు?"

"ఒక అధికారిపై ఐదు ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోవడంలో ఆలస్యం ఎందుకు?"

ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ స్పందన:

"తెలంగాణను అవినీతి రాష్ట్రంగా మలిచే అధికారులపై తక్షణమే విచారణ జరిపి, ఉద్యోగాల నుంచి తొలగించాలి!"

"ప్రజల రక్తాన్ని పీల్చే అధికారులకు వేదిక ప్రజల కోర్టే కావాలి!"

"ప్రభుత్వం చేతులు మూసుకుంటే – ప్రజల చేతులు ముంచాలి!"

ప్రజాధర్మ పార్టీ డిమాండ్లు:

ప్రతి మండలంలో 'రహస్య ఫిర్యాదు పెట్టెలు' ఏర్పాటు చేయాలి

ఐదు ఫిర్యాదులు వచ్చిన అధికారిపై తక్షణ విచారణ – ఉద్యోగం నుంచి తొలగింపు

ప్రజల ఎదుట అధికారుల ప్రవర్తన, పనితీరును బహిరంగం చేయాలి

చట్టపరమైన క్రమశిక్షణ వేట తప్పనిసరి చేయాలి



అవినీతి అధికారులపై ప్రజా కోర్టు తీర్పు అమలు చేయాలి

వేమన పద్యం – ప్రభుత్వాలకు గుణపాఠం:

"వాని చేతికి అధికారమిస్తే – వాడెంతటి దుర్వినియోగం చేస్తాడో

చూడక మోసపోవచ్చు – తెలుసుకొని పోరాడాలి!"

శ్రీశ్రీ శబ్దం – ప్రజల శ్వాస:

"నీవు ప్రశ్నించకపోతే – నీ బతుకే బానిసత్వం!"

"నీ నోరు మూసుకుంటే – వాడి చేతికి నీ దశలు!"

ప్రజా కోర్టే ప్రజల రక్షణ కవచం

ఇది కేవలం ఓ ప్రజా డిమాండ్ కాదు

ఇది సామాన్యుల జీవితం, గౌరవం, హక్కుల కోసం చేసిన పోరాట నినాదం!

ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోకపోతే – ప్రజలే ప్రభుత్వాన్ని నిలదీయాలి!

ప్రజాధర్మం ప్రజల న్యాయం – అది ఆలస్యం కానివ్వకూడదు!

అవినీతి అధికారుల తాలూకు చరిత్రను – ప్రజలే ముద్రించాలి!

"ప్రజలే ప్రభువులైతే… అధికారుల దర్పానికి దిక్కులుండవు!"

ఇది ప్రజాపాలన కాదు – ప్రజలపై పాలన అయితే… ప్రజలే తిరుగుబాటు అవుతారు!"

# వాడపల్లి దేవస్థానంలో మరో రెండు వేల మందికి క్యూలైన్లు ఏర్పాటు

## ఈ శనివారం నుంచి అందుబాటులోకి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా: నివాస్ న్యూస్ ప్రతినిధి జులై 18, కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం దినదినాభివృద్ధి చెందుతూ భక్తుల ఆదరాభిమానాలను చూడగొంటుంది. "ఏడు శనివారాల వెంకన్న దర్శనం.. ఏడేడు జన్మల పుణ్యఫలం" నినాదంతో భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. దేవస్థానం అందుకు అనుకూలంగా ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమైవుతుంది. ముఖ్యంగా క్యూలైన్లు సరిపడనంత లేక భక్తులు ఇబ్బందులు గురవుతున్నారు. ఇది గమనించి మరో రెండు వేలమంది భక్తులుకు అనువుగా క్యూలైన్లను ఏర్పాటు చేశారు. శనివారం నుంచి ఈ క్యూలైన్లు అందుబాటులోకి వస్తాయి. ఒకేసారి ఇంతమంది కి క్యూ లైన్ లో ఎలా ఏర్పాటు చేశారు అనేది పరిశీలిస్తే... దేవస్థానం దక్షిణ వైపు ప్రవహారీ గోడను ఆనుకుని అర్చక గృహాలు ఉండేవి. వాటిని తొలగించి వారికి వేరే చోట పునరావసం కల్పించారు. దీంతో ఆ నివాస ప్రాంతమంతా ఖాళీ అయ్యి విశాలవంతమైన క్యూ లైన్ లకు అవకాశం ఏర్పడింది.రూ. 200 విశిష్ట దర్శనం టికెట్లు తీసుకున్న వారికి ఈ క్యూ లైన్ ద్వారా వెళ్లడానికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది.



**స్వామి వారి దర్శనాల క్యూలైన్ల వివరాలు**

ఆలయం తూర్పు వైపునుండి ఉచితం, రూ.50 ప్రత్యేక దర్శనం టికెట్లు తీసుకున్న వారికి క్యూ లైన్లు అందుబాటులో ఉన్నాయి. ఇక దక్షిణం వైపు కొత్తగా ఏర్పాటు చేసిన ఈ క్యూలైన్లతో భక్తులకు సౌకర్యవంతంగా మారనుంది. ప్రస్తుతం ఈ దేవస్థానం నాలుగు వైపులా పూర్తిగా భక్తులకు అనువుగా మారాయని చెప్పవచ్చు. ఆలయానికి ఉత్తరం,పశ్చిమ వైపు పూర్తిగా ప్రదర్శనలకు మాడవీధులుగా ఉన్నాయి. ఇక తూర్పు, దక్షిణం వైపు క్యూ లైన్ల తర్వాత ఈ మాడవీధులు భక్తుల ప్రదక్షణలకు అనుకూలంగా ఏర్పాటు చేయబడ్డాయి. అయితే తాజాగా ఖాళీ చేసిన ప్రదేశంలో టెంట్లు వేసి కర్రలతో తాత్కాలిక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. త్వరలోనే అక్కడ కూడా షెడ్లు నిర్మించి పటిష్టమైన క్యూలైన్లు నిర్మిస్తామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు లు తెలిపారు.అలాగే ఎమ్మెల్యే సూచనలు మేరకు ఈ శనివారం నుంచి భక్తులకు వైద్య శిబిరాలను అందుబాటులోకి తీస్తున్నారు. అదేవిధంగా కూలింగ్ ఆర్వో వాటర్ యూనిట్లను కూడా శుక్రవారం ప్రారంభించారు.

**ప్రతి శనివారం 70 వేల మంది భక్తులు**

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి ప్రతి శనివారం సుమారు 70 వేల మంది భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుంటున్నారని అంచనా. వీరిలో ఉచితం దర్శనం చేసుకునేవారు 25 నుంచి 30 వేల మంది ఉంటున్నారు. అలాగే ప్రత్యేక దర్శనం రూ.50 టిక్కెట్లు ద్వారా సుమారు 20 నుంచి 25 వేల మంది,రూ. 200 విశిష్ట దర్శనం చేసుకునే భక్తులు ఎనిమిది నుంచి పది వేల మంది,రూ.1,116 వేదాశీర్వాదం(ఒక టిక్కెట్ కు ఇద్దరు) దర్శనం చేసుకునే వారు ఆరు నుంచి ఎనిమిది వేల మంది, సుప్రభాతం దర్శనం వందమంది చేసుకుంటున్నట్లు అంచనా. ఈ భక్తుల సంఖ్య వార వారం పెరిగితూ వస్తుంది. ఇదిలా ఉండగా కాలినడకన వచ్చే భక్తులు శుక్ర, శనివారాల్లో సుమారు ఆరు నుంచి ఎనిమిది వేల మంది ఉంటారని తెలుస్తుంది.

**దర్శనం వేళలు ఇలా...**

శనివారం తెల్లవారుజామున 4:15 గంటలకు స్వామివారి దర్శనం కల్పిస్తారు. మధ్యాహ్నం 12:30 కు దర్శన నిలుపుదల చేసి పావుగంట సమయంలో స్వామి వార్కి నివేదన ఉంటుంది. అనంతరం 12 .45 నిమిషాల నుంచి రాత్రి ఆఖరి భక్తుని వరకు దర్శన సౌకర్యం ఉంటుంది. ఇక శనివారం సుప్రభాత దర్శనం కు సంబంధించి ముందు ఆదివారం ఉదయం 9 గంటలకు ఆన్ లైన్లో టికెట్లు అందుబాటులో ఉంటాయి.

# విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలి.

**మౌలిక వసతులకు ప్రాధాన్యం ఇవ్వండి.**
**విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు పునాది వేయాలి.**
**వస తి గృహాల నిర్వహణపై సంబంధిత వార్డెన్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి.**
**రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**





**ములుగు నివాస్ న్యూస్ జులై 18**

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి వారి భవిష్యత్‌కు తోడ్పాటు అందించాలని, విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా ర్టీ హాస్టల్లు, సంక్షేమ శాఖ అధికారులతో రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ

రెసిడెన్షియల్ పాఠశాలల మీద నమ్మకం కలిగి ఈ 2025-26 విద్యా సంవత్సరం వసతి గృహాల్లో చదివే విద్యార్థులశాతం పెరిగిందన్నారు. చదువుకోవడానికి సుదూర ప్రాం తాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇక్కడి వాతావరణం అలవాటయ్యే వరకూ ప్రిన్సిపాళ్లు శ్రద్ధ వహించాలని, వారి మానసిక పరిస్థితులను అర్థం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యా బోధన చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధవహిస్తూ హాస్టళ్లను ఆర్‌బీఎసకే బృందాలు సందర్శించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందజేయాలని, వంటకు నాణ్యమైన సరుకులను వినియోగించాలన్నా రు. విద్యార్థుల వసతి గదులు, పడకలు, మూత్రశాలలు శుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. శుద్ధమైన తాగునీటిని అందించాలని చెప్పారు

పారిశుధ్యం, రోజువారీ మెనూ, ప్రతీ విద్యార్థి హెల్త్ చార్ట్, వైద్య శిబిరా ల ఏర్పాటు తదితర అంశాలపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టే విధంగా వార్డెన్లు కృషి చేయాలన్నారు. వసతి గృహాల్లో స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ, ప్రతీనెల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని, ఆహార తయారీ ప్రదేశాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యానికి హాని కలగకూడదని, పాఠశాలలో పరిశుభ్రత, పారిశుద్య ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వంట గది, డైనింగ్ హాల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాని హెచ్చరించారు. వానాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు అనారోగ్య బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలపై నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. పిల్లలు ఏమైనా మత్తు పదార్థాలు వాడినట్లయితే వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ చేయాలని సూచించారు. గత సంవత్సరం ఏలాంటి సమస్య లేకుండా ఇంటర్ లో ప్రథమ స్థానంలో, టెన్త్ లో ములుగు జిల్లాకు 8 వ స్థానం రావడం జరిగిందను అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు మరియు సంక్షేమ శాఖ అధికారులు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ 83 హాస్టల్ ల వార్డెన్లు, టీచర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# చీరందంలో రెజీనా క్లీన్ అండ్ గ్రీన్!



అయితే రెజీనా చీర ధరించడానికి ఇక్కడో ప్రత్యేకత ఉంది. బీచ్ లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా బీచ్ లో ఉన్న చెత్తా చెదారం చేతికి గ్లౌవ్స్ వేసుకుని క్లీన్ చేస్తోంది. చెన్నై బ్యూటీ రెజీనా షెడ్యూల్ ఎంత బిజీగా ఉందో తెలిస్తే స్టన్ అవ్వాల్సిందే. జయాపజయాలతో సంబంధం లేకుండా అమ్మడు సినిమాలు చేస్తోంది. గతేడాది మూడు రిలీజ్ లతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అంతకు ముందు ఏడాది నాలుగు రిలీజ్ లతో థియేటర్లో కనిపించింది. మరి ఇందులో విజయాలు ఎన్ని అంటే బూతద్దం పెట్టి వెతికినా ఒక్క విజయం కూడా కనిపించడదు. మరి 2024 లో పరిస్థితి ఏంటి? అంటే ఆ రెండు సంవత్సరాలను మించి సినిమాలు చేస్తోంది. మరో క్రేజీ కాంబో షురూ ప్రస్తుతం ఆరు సినిమాలు చేతిలో ఉన్నాయి. తమిళ్..హిందీలో కలిపి అన్ని సినిమాలకు కమిట్ అయింది. అయితే వీటిలో 'ఉత్సవం' అనే తెలుగు సినిమా ఒకటి ఉంది. కానీ ఇది డిలే అవుతోన్న ప్రాజెక్ట్. దాంతో సంబంధం లేకుండా రెజీనా మిగతా సినిమాలతో బిజీగా ఉంది. దాదాపు 17 ఏళ్లగా ఇండస్ట్రీలో ఇలా జర్నీ కొనసాగించడం అంటే చిన్న విషయం కాదు. సక్సెస్ లుంటే తప్ప అవకాశాలు రాని రోజుల్లో రెజీనా మాత్రం అందుకు భిన్నంగా సినిమా అవకాశాలు అందుకుంటుంది.

# జాన్వీ.. ఇప్పుడే అసలు గేమ్ మొదలైంది..


సెకండ్ మూవీగా ఫీ మేల్ ఒరియాంటెడ్ కథతో రియల్ లైఫ్ ఎయిర్ ఫైటర్ గుంజన్ సక్సేనా బయోపిక్ లో జాన్వీ కపూర్ నటించింది అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా బాలీవుడ్ లోకి అడుగుపెట్టిన అందాల భామ జాన్వీ కపూర్. మొదట్లోనే ఆమెకు బ్యాక్ గ్రౌండ్ ద్వారా మంచి అవకాశాలు వచ్చాయి. తండ్రి బోణి కపూర్ కూడా బాలీవుడ్ బడా నిర్మాత కావడంతో జాన్వీ కపూర్ కి కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్ లో మొదటి అవకాశం వచ్చింది. సైరత్ రీమేక్ ధడక్ తో ఆమె హీరోయిన్ గా అడుగుపెట్టి సూపర్ హిట్ అందుకుంది. సెకండ్ మూవీగా ఫీమేల్ ఒరియాంటెడ్ కథతో రియల్ లైఫ్ ఎయిర్ ఫైటర్ గుంజన్ సక్సేనా బయోపిక్ లో జాన్వీ కపూర్ నటించింది. ఆ మూవీ పర్వాలేదనే టాక్ తెచ్చుకుంది. తరువాత ఈ బ్యూటీ చేసిన సినిమాలు ఏవీ కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. అవన్నీ కూడా బోనీ కపూర్ నిర్మించినవే కావడం విశేషం. కూతురు కెరీర్ కోసం బోణి కపూర్ చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఆ సినిమా పడుంటే..! అయితే కూతురుని బాలీవుడ్ లో నిలబెట్టడానికి బోనీ కపూర్ చేసిన ప్రయత్నాలు పెద్దగా సక్సెస్ కాలేదు. ఆ సినిమాలు ఆమెకి ఆశించిన స్థాయిలో



గుర్తింపు తీసుకురాలేదు. అయితే తెలుగులో ఊహించని విధంగా దేవర మూవీలో జూనియర్ ఎన్టీఆర్ కి జోడీగా నటించే అవకాశం ఈ అమ్మడు సొంతం చేసుకుంది. పాన్ ఇండియా లెవల్ లో ఈ మూవీ తెరకెక్కుతోంది. దసరాకి ప్రేక్షకుల ముందుకి రానుంది. మూవీపైన భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఇప్పుడు రామ్ చరణ్ కి జోడీగా 16లో జాన్వీ కపూర్ హీరోయిన్ గా ఖరారు అయ్యింది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఈ మూవీ సిద్ధం అవుతోంది. తాజాగా ఓపెనింగ్ కార్యక్రమం జరిగింది. పాన్ ఇండియా లెవల్ లో భారీ బడ్జెట్ తోనే ఈ మూవీ తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ఇన్ని రోజులు బాలీవుడ్ లో ఎన్ని సినిమాలు చేసిన జాన్వీ కపూర్ కి ఆశించిన గుర్తింపు రాలేదు.

# డబుల్ ఇస్మార్ట్ రెమ్యునరేషన్.. ఇది అసలు మ్యాటర్


ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో పాన్ ఇండియా రేంజ్ లో డబుల్ ఇస్మార్ట్ మూవీ రామ్ పోతినేని చేస్తున్నాడు. టాలీవుడ్ లో ఎనర్జిటిక్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న నటుడు రామ్ పోతినేని. ఈ జెనరేషన్ యువ హీరోలలో స్టైలిష్ లుక్ తో అమ్మాయిల కలల రాకుమారుడు అనే ఇమేజ్ కూడా రామ్ కి ఉంది. సక్సెస్, ఫెయిల్యూర్ తో సంబంధం లేకుండా అతను సినిమాలు చేసుకుంటూ వెళు న్నాడు. ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో పాన్ ఇండియా రేంజ్ లో డబుల్ ఇస్మార్ట్ మూవీ రామ్ పోతినేని చేస్తున్నాడు. వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చిన బ్లాక్ బస్టర్ హిట్ ఇస్మార్ట్ శంకర్ కి సీక్వెల్ గా డబుల్ ఇస్మార్ట్ తెరకెక్కుతోంది. ఇదిలా ఉంటే ఈ సినిమాని రామ్ కెరియర్ లోనే భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అయితే కొన్ని కారణాల వలన ఈ మూవీ షూటింగ్ ఆగింది.



దీనికి రామ్ కారణం అనే ప్రచారం తెరపైకి వచ్చింది. ఇందులో ఎలాంటి వాస్తవం లేదని తెలుస్తోంది. కేవలం ఆర్థిక సమస్యల కారణంగా కొద్ది రోజులు మూవీ షూటింగ్ వాయిదా వేశారంట. ఆ సినిమా పడుంటే..! ఈ సినిమా కోసం రామ్ రెమ్యునరేషన్ తీసుకోకుండా ప్రాఫిట్ లో షేర్ తీసుకొని చేయడానికి సిద్ధం అయ్యాడు. ముందుగా అడ్వాన్స్ తీసుకొని చేయాలని అనుకున్న కూడా తరువాత నిర్ణయం మార్చుకొని ప్రాఫిట్ షేర్ కి ఒకే చెప్పాడు. దీంతో మళ్ళీ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. అయితే లైగర్ మూవీ ఇంపాక్ట్ డబుల్ ఇస్మార్ట్ మీద పడినట్లు తెలుస్తోంది. వీలైనంత వేగంగా పూరి జగన్నాథ్ ఈ మూవీ షూటింగ్ కంప్లీట్ చేయడంపై ఫోకస్ చేశాడని తెలుస్తోంది.

**నివాస్ న్యూస్**

# వేదిక నడుము మాయ.. బికినీ కంటే ఘాటుగా..



నటిగా కూడా కొన్ని సినిమాలతో అమ్మడు పలు అవార్డులను కూడా సొంతం చేసుకుంది. రెండు పదుల వయసులోకి రాకముందే సినిమా ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టిన అందాల వేదిక భాషతో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళుతోంది. ఈ బ్యూటీకి ఇప్పటివరకు ఇండస్ట్రీలో సాలిడ్ హిట్ అయితే పడలేదు. కానీ గ్లామరస్ బ్యూటీగా మాత్రం మంచి గుర్తింపు అయితే అందుకుంటుంది. నటిగా కూడా కొన్ని సినిమాలతో అమ్మడు పలు అవార్డులను కూడా సొంతం చేసుకుంది. అయితే ఆమె బ్యాడ్ లక్ ఏమిటో కానీ పెద్ద సినిమాలలో అవకాశాలు మాత్రం అస్సలు రావడం లేదు. ఇక ఎ మాత్రం ఖాళీగా ఉండకుండా అమ్మడు ప్రతి ఏడాది రెండు లేదా అంతకంటే ఎక్కువ సినిమాలు చేసుకుంటూ కనిపిస్తోంది. అలాగే నిత్యం సోషల్ మీడియాలో కూడా తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తోంది. ఆ సినిమా పడుంటే..! రీసెంట్ గా ఈ బ్యూటీ పోస్ట్ చేసి కొన్ని ఫోటోలు చూస్తే స్టన్ అవ్వాల్సిందే. ముఖ్యంగా తన నడుము అందాలతో ప్రతిసారి అమ్మడు సరికొత్తగా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. ఇటీవల మరోసారి ఈ బ్యూటీ తన నడుముతో ఫోటోలకు ఫోజు ఇచ్చిన విధానం కుర్రాళ్ళ మనసులను దోచేసింది. గతంలో బికినీలో కూడా దర్శనమిచ్చిన ఈ బ్యూటీ ఎప్పటికప్పుడు సరికొత్తగా కనిపిస్తోంది అని కామెంట్స్ చేస్తున్నారు. ఇక వేదిక మహారాష్ట్రలో పుట్టి పెరిగింది.